పిచ్చి పిల్లని ఇస్తానంటే మొహమాట పడిపోయాడు శేఖర్. ఏవూ మనవూ చెప్పలేక పోయాడు.

'మౌనం అర్ధాంగీకారం'' మధ్యవర్తి అనగానే చిరునవ్వు ఒకటి విసిరేశాడు. ''కానివ్వండి'' అన్నాడు మధ్యవర్తి తొందర పెట్టేస్తూ.

'ఈ ఆస్తంతా అతనిదే కదా. కాని యివ్వడం ఎందుకు బాగుండదు. అయినా అది యిప్పుడు దొరకడంలేదు'' అన్నారు దళపతిగారు, అతనికి కాబోయే మావగారు.

''మావగారు హాస్యప్రియులే'' అన్నాడు శేఖర్ వెంటనే అందుకొని

వెంటనే సంబంధం కలిపేసిన అల్లుణ్ని చూసి ఉక్కిరిబిక్కిరైపోయి ''అల్లుడూ'' అన్నారు దళపతిగారు.

కాదనలేక పోయాడు శేఖర్.


ఎలా అనగలడు?

ఆస్తీ పాస్తీ లేనివాడు. నెలకు అయిదు వందల జీతగాడు నా అన్న వాళ్ళు ఎవరూ లేనివాడు. ఆస్తి అంతస్తూ వున్నవారు, పదిమంది వున్నవారు, ఒక్కగా నొక్క కూతుర్ని ధర్మంగా చేసుకుంటానంటే ఎలా అనగలడు. మీరు అనగలరా?

కులమూ వేరుకాదు. గోత్రమూ ఒకటి కాదు. మెజారిటీ వుంటే ఎన్ని చట్టాలయినా తేలిగ్గా చేసి పారేయవచ్చు అన్నట్టు, డబ్బున్నవాళ్ళు అనుకోవాలేగాని, పెళ్ళికొడుకు రడీగా వుంటే పెళ్ళి ఆగుతుందా! ఆగదు సరికదా, ఎమర్జెన్సీలో సైనిక పటాలం దిగినట్టు కొత్త కొత్త హంగులు ఆర్భాటాలు పుట్టించి, మతి మతిలో వుంచకుండ, ఏది ఎందుకు అనేది తెలియకుండా జరిగిపోయింది.

పెళ్ళి అయిన తరువాత, అల్లుడిని ముద్దుగా సోఫాలో కూర్చోబెట్టి, ''ఎక్కడో వుండడం ఎందుకు? ఇక్కడే మా ముందు వుండిపోతే ముద్దూ ముచ్చటగా వుంటుంది. ఉద్యోగం పురుష లక్షణం అన్నారు కాబట్టి చేసుకో. లేకపోతే ఈ ఆస్తిపై అజమాయిషీ చేసుకో. ఏమంటావు'' అన్నారు దళపతిగారు. తన మావే ఇల్లరికం వచ్చాడు. తానూ వచ్చాడు. అల్లుడు కూడా వస్తే బాగుండునని ఆయన ఉద్దేశ్యం.

''ఇల్లరికమా! ఛస్తే వుండను'' అనేశాడు శేఖర్.



''ఇల్లరికం ఏమిటి అల్లుడూ, భలే వాడివే'' పెద్ద పెట్టున నవ్వేశారు ''అయినా శుభమా అని పెళ్ళి జరిగితే చావు మాటెందుకు వచ్చింది'' బాధపడిపోతూ అన్నారు.

''సరే నీ ఇష్టం. పెద్దవాడివి కాబట్టి చెప్పాను.''

అల్లుడికీ, కూతురికీ ప్రత్యేకంగా భోజనం వడ్డిస్తూ, తలుపుచాటున నిలబడి అత్తగారు అదే మాట అన్నారు. భార్య

శేఖర్ ముఖంలోకి చూసింది. సమాధానం రాలేదు.

ఆ రాత్రి విడిదిగా కూర్చొని, శేఖర్ కళ్ళలోకి చూస్తూ "చక్కగా ఇక్కడే

## మంచి రోజు

వుండిపోదామండీ! విశ్వాసరూ లేకపోతే నా కేసు బాగుండదు. మీరేమో పగలంతా

ఆఫీసుకు వెళ్ళిపోతారు" అంది గోముగా.

"ఇల్లరికమని ముందే చెప్పివుండాల్సింది. ఇష్టమైతే ఒప్పుకునే వాడిని. ఇప్పుడు ఇలా ముడులు వేస్తారని అనుకోలేదు" అన్నాడు సీరియస్‌గా.

"మీరు మరీనండీ. ఇందులో తప్పేం వుంది?"

"ఇందులో తప్పేం వుంది? నేను పెళ్ళి చేసుకునే వాడినే కాదు."

"పెళ్ళి మీరు చేసుకున్నారా? మావాళ్ళే చేశారు." నవ్వింది భార్యామణి.

"జోకులొద్దు."

"అబ్బ, అంత కోపం ఏమిటండీ" అంది అతని ముక్కు పట్టుకు లాగుతూ.

"ఇక్కడే వుండిపో మనవడా" అంది చలపతి అత్తగారు తెల్లారేక. ఇంటి అనవాయితీ ఎక్కడ పోతుందో అని ఆవిడ బాధ.

వీళ్ళందరికి నెలాకోలంగా వుందా? ఆ క్షణం నుంచి మామగారిల్లు భయంకరంగా కనిపించింది. పారిపోదామనుకున్నాడు. అలా చేస్తే పిరికివాడుగా జమ కడ్తారని భయపడ్డాడు. చెప్పి వెళ్ళడమే ఉత్తమమని అనుకున్నాడు.

"మీ అమ్మాయిని ఎప్పుడు పంపుతారు?" అని, "నేను రేపు వెళ్ళిపోతున్నాను" అన్నాడు శేఖర్.

"ఒకసారి ఆలోచించుకో అల్లుడూ. ఒక అయ్యచేతిలో పెట్టాక మా అభ్యంతరం ఏముంటుంది? మంచి ముహూర్తం చూసి పంపుతాం. అంతవరకూ ఇక్కడే" అన్నారు చలపతిగారు ప్రయాణమయ్యే శేఖర్‌తో.

"సరే! మంచిరోజు నిర్ణయించండి."

ముందు బెట్టు చేసినా ఇల్లరికం రావడానికి ఒప్పుకున్నాడు. అల్లుడు అనిపించుకున్నాడు అనుకున్నారు చలపతిరావుగారు.

ఒకసారి తనూ ఇలా అన్నవాడే.


అల్లుడంటే మజాకా అనుకున్నారా? ఇల్లరికం రావాలా? ఎలా దిగివస్తారో. వివ్వాడంటే అప్పుడు పంపుతారట అనుకుంటూ కొత్త బట్టలు తీసుకుని శేఖర్ వెళ్ళాడు.

క్యాలెండర్‌లో కాలికాలం రెండు చిరిగాక "ఫలానా ఆదివారం మంచిది. అన్ని ఏర్పాట్లు చేశాం" అంటూ మామగారి మంచి ఉత్తరం వచ్చింది. అవసరమైన ఏర్పాట్లు చేశాడు.

ఆదివారం వచ్చింది. వస్తారనుకున్న




# నోటి దుర్వాసనను ఆపండి... కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో దంతక్షయాన్ని ఎదుర్కోండి






ఒక్క దంతవైద్యులు మాత్రమే దీనికన్న మేలైన దంతరక్షణ సమకూర్చగలరు.

వాళ్ళు రాలేదు. ఏ అవాంతరం వచ్చిందో— కంగారు పడ్డాడు శేఖర్.

ఏర్పాట్లు చేశామని వ్రాశాం. అల్లుడు రాలేదేమిటి? శలవు దొరకలేదా? ఇంకా ఉద్యోగం ఎందుకు? వెధవ ఉద్యోగానికి రిజైన్ చేసి రాక— చలపతిగారి ఆలోచనలు సాగుతున్నాయి.

"ఎందుకు రాలేదో" అని శలవు పెట్టి వెళ్ళాడు శేఖర్.

"అల్లుడెందుకు రాలేదు చెప్మా" అనుకుంటూ చలపతిగారు బయల్దేరారు.

మనకోసం మావగారు వెళ్ళారని తెలిసి వుండమని బతిమాలినా వినకుండా వెనక్కి మళ్ళాడు.

శేఖర్ బయల్దేరి వెళ్ళాడని విని చలపతిగారు తిరుగు ప్రయాణం కట్టారు.

ఒకరిని ఒకరు కలుసుకోలేదు.

మూఢం వచ్చేస్తుందికాబట్టి మంచి ముహూర్తాలు కుదరడంలేదని చలపతిరావుగారు వుత్తరం వ్రాశారు.

మూఢం వెళ్ళిపోయింది మెల్లిగా.

పండుగకి రమ్మని పిలుపు వచ్చింది.

కొత్త అల్లుడు వెళ్ళకపోతే మర్యాదగా వుండదని వెళ్ళాడు.

పత్తిడిచేస్తే మొదటికే మోసం వస్తుందని ఎవ్వరూ ఇల్లరికం ప్రసక్తి తీసుకురాలేదు. పండగ అయిపోయింది. ముహూర్తం పెట్టించమని చెప్పి వెళ్ళిపోయాడు శేఖర్.

మూడు నెలలయినా ముహూర్తంమాట రాయలేదు చలపతిగారు.

తిక్కరేగి పురోహితుడితో సంప్రదించి మావగారింటికి వెళ్ళి, "టైము లేదు తీసుకుపోవాలి" అని తొందర చేశాడు.

ఇంట్లో అందరూ ముక్కున వేలేసుకున్నారు.

అందరికన్నా ముందు తేరుకున్న చలపతి "అదేంటి అల్లుడూ ప్లేటు ఫిరాయించేవు. అంత కోపం రావడానికి మేము ఏం తప్పు చేశాం" అన్నారు.

"ప్లేటేమిటి? ఫిరాయించడం ఏమిటి??" అని చుట్టు పక్కల చూశాడు. ఏ ప్లేటూ కనిపించలేదు.

చలపతిగారు వివరించేరు.

"నేనిలా అనుకొని అలా చెప్పాను. మీరు అలా అనుకుంటే ఇలా కుదురుతుంది" అన్నాడు శేఖర్.


ఆంధ్రపత్రికలో
ప్రతిరోజూ
* మన సినిమాలు
* బైస్కోపు
* మా ఊరి సమస్య
* దిన ఫలం
చదవండి!


వాదిస్తే రంగం చెడుతుందని వూరుకున్నారు.

వీళ్ళ తెలివి నా ముందా — కాలరు సరిచేసుకున్నాడు.

మర్నాడు పురోహితుడు వచ్చి, లెక్కలు కట్టి, అమ్మాయిజాతకానికి ఈ ముహూర్తం పనికి రాదు అన్నాడు.

"ఇంటికెళ్ళి లెక్కకట్టి చెబుతా" అని వెళ్ళిన పురోహితుడు మర్నాడు కూడా రాలేదు.

శేఖర్ కబురు చేశాడు.

శ్రాద్ధ కర్మలకి పొరుగూరు వెళ్ళారని, వారం రోజులదాకా రారని జవాబు వచ్చింది.

ఇదేం అపశకునం శేఖర్ గొణుక్కున్నాడు.

"మేము తెలియజేస్తాం. కంగారు పడకు అల్లుడూ" అన్నారు వెళ్ళిపోతున్న శేఖర్‌తో.

రోజులు లెక్కపెడుతున్నాడు శేఖర్. అవి రెండు నెలలుగా మారాయి. భార్యవచ్చే సూచనలు కనిపించలేదు.

మావగారి ముందు చిటపట లాడాడు.

ఆయన చిటపట లాడకుండా, "ముహూర్తాలేవో వున్నాయిగాని సరిపోడంలేదు."

"ఆదివారం ప్రయాణం చేయిద్దామంటే పడమర దిక్కుకి ప్రయాణ వారశూల. వెళ్ళకూడదు అంటున్నారు."

"సోమవారం మాకు అచ్చిరాలేదు."


"మంగళవారం నాడు పుట్టింటి ఆడబడుచుని ఎవరూ పంపరు. అది నీకూ తెలుసు."

"బుధవారం మా వూళ్ళో సంత జరుగుతుంది: ఆవేళంతా హడావుడి."


"గురువారం ప్రయాణం కమ్మందామంటే వృత్తి మెతకరోజు. వ్యవహారం నాస్సుడుగా వుంటుంది."

"శుక్రవారం పసుపూ కుంకుమ పెట్టి కూడదు అంటారు. అదీగాక శుక్రవారం ప్రయాణము వారశూల."

"శనివారం దుర్ముహూర్తమయి శని పట్టుకుంటే ఏడేళ్ళవరకు వదలగు



# కలువండి ఇంకొక! 'నడుము రేఖ' తగ్గించుకున్న విజేత




**నేను మునుపు నాకున్న సన్నని నడుమును మరల పొందినాను... నా నడుమును 8 సెం.మీ. తగ్గించుకొంటిని మరియు బరువు 5 కేజీలు 7 రోజులలో ఎట్టి ఆహార నియమాలు పాటించకుండ మరియు శ్రమ కలిగించే వ్యాయామాలు చేయకుండానే.** అని జే. సి. తెలుపుచున్నారు.


**అతి సులభంగా**
శ్రమ కలిగించే వ్యాయామాలు - చేయనక్కర లేదు. ఆహార నియమాలు పాటించనక్కర లేదు, రోజుకు కొన్ని నిమిషములు ప్రొద్దున్న కాని లేదా సాయంత్రం (టి.వి. చూస్తున్న సమయంలో కూడా) మీకు వీలయినప్పుడు. దీని యొక్క ప్రభావములు మీ శరీరమందు గమనించగలరు.

**ఆశ్చర్యకరమైన ఫలితాలు**
మీ నడుము రేఖ అతిగా పెరిగి మిమ్మల్ని ముసలివారుగా కనుపింప చేస్తుందో ఆ రేఖను తగ్గించుటయందు ఈ సౌనా సిస్టమ్ ఉపయోగపడును లావెక్కి అనవసరముగా వున్న క్రొవ్వును తగ్గించి, జీర్ణశక్తిని పెంచి, శరీరంలో వున్న నీరును తగ్గించి మీ ఆకలిని నియమితము గావించును మరియు మీ శక్తిని పెంచి ఆరోగ్యవంతులుగా చేయును మరియు మేము ఖచ్చితంగా చెప్పేదేమిటంటే మీరు 5 రోజులలో ఫలితాలు చూడగలుగుతారు...10 రోజులలో యవ్వనవంతులుగా కనుపిస్తారు.


**కఠినమైన పథ్యమునకు సెలవు చెప్పండి మీరు కోరింది తినండి (సరియైన తరహాకు చెందిన)**
సౌనా సిస్టమ్‌తో, మీరు మీకు నచ్చిన తిండి తినవచ్చు పథ్యము పాటించనక్కర లేదు. సరియైన ఆహారము తినండి. మీరు మీ సహజమైన బరువు పొందేవరకు (మీకు నచ్చిన "తినుబండారాలు" విడిచిపెట్ట నవసరము లేదు) ఆ తరువాత సౌనా సిస్టమ్ వ్యాయామము రోజు చేసినట్లయితే అవి మిమ్మల్ని దృఢంగా, ఆరోగ్యంగా వుంచుటకు తోడ్పడుతాయి...భుజించే ఆహారం తగ్గించకుండ...పథ్యం లేకుండ

**ఫలితములు శాశ్వతం**
మీ యొక్క సహజమైన బరువు పొందిన పిదప మీకు వీలయినప్పుడు రోజు కొన్ని నిమిషములు ఈ వ్యాయామం చేసినట్లయితే...అవి మిమ్మల్ని బలంగా, ఆరోగ్యంగా ఉంచి మీ యొక్క "బరువు తగ్గుట, పెరుగుట" అనే చక్రాన్ని విడిచి చేస్తుంది.

**సౌనా సిస్టమ్‌తో మీ నడుము రేఖ మందాన్ని తగ్గించుట ఎ.బి.సి. అంత సులువు.**




ఎ సౌనా సిస్టమ్‌తో రోజుకు 10 నిమిషముల పొడవున ఈ సులువైన రెండు వ్యాయామములు చెయ్యండి.
బి వ్యాయామము చేసిన తరువాత 20 నిమిషాల వరకు సౌనా సిస్టమ్‌ను ధరించే ఉంచండి లేదా విశ్రమించండి చదువండి సంగీతం వినండి.
సి సౌనా సిస్టమ్‌ను తీసివేసి ఫలితములు పరీక్షించండి మీ నడుము రేఖ సన్నగా, చక్కనుగా దృఢంగా మారినట్లు గమనించగలరు, మరియు మొట్టమొదటిసారే మీ కొలత 3 సెం మీ. తగ్గవచ్చు.




**నడుము క్రొవ్వు మందాన్ని కొలిచే కొలత సాధనం మీరు ఇంట్లో వాడి చూసే కూపన్ 10 రోజులలో నింపి పంపినట్లయితే**

**10-రోజులు ఇంట్లో వాడి చూసేందుకు కూపన్.**

Mail Order Sales Pvt. Ltd. (Order dept. SS-7 Tel)
15 Mathew Road Bombay 400 004.

దయచేసి 10 రోజులు ఇంట్లో వాడి చూసేందుకు నాకు సౌనా సిస్టమ్ పూర్తి కార్యక్రమము పంపండి దీని వలన ఈ సమయంలో నా నడుము 2-7 సెం. మీ. తగ్గాలి కానిచో నేను మీరు పంపిన వాటన్నింటినీ వెంటనే డబ్బును వాపసు చేసేందుకుగాను మీకు పంపించి వేస్తాను (పోస్టేజీ మరియు రవాణా ఖర్చులు మినహాయించి)

**దయచేసి సరైన పెట్టెలో ☑ టిక్కు పెట్టండి**
☐ రిజిస్టర్డ్ పోస్టు పార్సెల్ ద్వారా పంపండి. నేను రూ. 89 (పోస్టేజి రవాణా ఛార్జీలకు అదనంగా రూ 6/-) చెక్/డ్రాఫ్ట్/ఐ.పి.ఓ/మనిఆర్డర్ ద్వారా నం....... తేది......... పంపుతున్నాను.
☐ వి.పి.పి. ద్వారా పంపండి. అందుకోగానే పోస్ట్‌మేన్‌కు రూ 95/- ఇవ్వగలను.

SW-12

పేరు.............................
చిరునామా.............................
సంతకం.............................

**ముఖ్యమైన షాపులలో మరియు పైన ఇవ్వబడిన అడ్రస్‌లోని మా షోరూమ్ వద్ద లభించును**


# మంచి రోజు

అంటారు. ఎలా అల్లుడూ" అని చలపతి వూపిరి పీల్చుకున్నారు.

"అలాగా! మరి ఎప్పుడు కుదురుతుందిట?" వ్యంగ్యంగా అన్నాడు శేఖర్.

"పీలు చూసుకొని బుధవారం రాజీ పంపాలి. ఆ రోజున మంచి ముహూర్తం చూడమని శాస్త్రులుగారికి చెప్పాను."

"తొందరగా చూడమనండి" గుడ్ బై చెప్పాడు శేఖర్.

పోస్టాఫీసుల్లో కవర్లు ఖర్చు అవుతున్నాయి. పోస్టుమెన్ శ్రమ పడుతున్నారు.

నాలుగు కబుర్లు పంపితే ప్రయోజనం లేని సమాధానాలు వచ్చాయి. శేఖర్ విసిగిపోయాడు.

పెళ్ళి సమయంలో వున్న మధ్యవర్తిని కలుసుకొని, మరో పెళ్ళిచేసుకోబోతున్నట్లు తెలియజేశాడు.

మధ్యవర్తి కంగారుపడి అడిగేడు.

"అదంతే. ఆ అమ్మాయితో కాపురం నాకునచ్చలేదు. నేను చేయలేను. ప్లీడరుతో సంప్రదించాను. విడాకులకి నోటీసు పంపే ఏర్పాట్లు చేస్తున్నారు" చెప్పాడు.

విషయం వైర్‌లెస్‌లా వెళ్ళిపోయింది.

సారె పుచ్చుకొని, కూతురితో హడావుడిగా వచ్చేశారు చలపతిగారు.

"అదికాదు అల్లుడూ, ఏదైనావుంటే మనం మనం చూసుకోవాలి, చర్చించుకోవాలి. అంతేగాని, వాళ్ళముందు వీళ్ళముందు అంటే పరువు ప్రతిష్ఠలు దెబ్బతినవూ. నవ్వులపాలయిపోమూ" అన్నారు మెల్లిగా ఇల్లరికం రానంటున్న అల్లుడితో.

శేఖర్ నవ్వి వూరుకున్నాడు.

నాకు ఏమీ బాగుండదన్న శేఖర్ భార్య ఇద్దరు పిల్లల తల్లి అయి, సంసారాన్ని బాగానే ఈదుకొస్తోంది.

"మీ నాన్నకి హఠాత్తుగా మంచిరోజు నీలా కుదిరిందోయ్" అనేవాడు శేఖర్ అప్పుడప్పుడు నవ్వుతూ.

ఆవిడ మూతి మూడు వంకర్లు తిప్పేది.

"మా యింటి దగ్గర వుండిపోతే, హాయిగా వుండేది. ఇల్లరికమూ అంటూ బెట్టు చేశారు." శేఖర్ మూడ్ బాగున్నప్పుడు ఇప్పటికీ దెప్పుతూనే వుంటుందావిడ.